TIMES OF VARTHA (19-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/19/2024 6:29 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 19 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 73 | పేజీలు 08 | వెల : 6/-


### మూసీ ప్రక్షాళనకు లక్షన్నర కోట్లు ఎందుకు?

## 25 వేల కోట్లు చాలు!

**బ్యూటిఫికేషన్‌కు మేం వ్యతిరేకం కాదు**

**లూటిఫికేషన్‌నే తప్పుబడుతున్నాం**

**ప్రక్షాళన మొదలుపెట్టింది మేమే**


**వండి పెట్టినం.. వడ్డించడమే రేవంత్ పని**

**మూసీపై కేటీఆర్ కౌంటర్ ప్రజెంటేషన్**

**ఢిల్లీకి సంచులు మోయటానికా?**

**అధిష్టానానికి కమీషన్లు ఇవ్వటానికా?**

**సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటి ప్రశ్న**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మూసీ ప్రక్షాళన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయేది బ్యూటిఫికేషన్ (సుందరీకరణ) కాదనీ, అది లూటిఫికేషన్ (ప్రజల సొమ్మును దోచుకోవటం) అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.తారక రామారావు ఎద్దేవా చేశారు. రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి, ఎక్కడా ఏ ఒక్క ఇంటినీ తొలగించకుండా ఆ నదిని ప్రక్షాళన చేయొచ్చని ఆయన తెలిపారు. ఈ వాస్తవాన్ని పక్కనబెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు రూ.లక్షన్నర కోట్లతో మూసీని పునరుజ్జీవింపజేస్తామని చెప్పటంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఢిల్లీకి డబ్బు సంచులు మోయటానికా? లేక కాంగ్రెస్ అధిష్టానానికి కమీషన్లు ఇవ్వటానికా? అని ఆయన నిలదీశారు. మూసీని ప్రక్షాళన చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తాము వ్యతిరేకించటం లేదనీ, కానీ ఆ పేరిట ప్రజాధనాన్ని లూటీ చేస్తాం, పేదల ఇండ్లను కూల్చేసి, వారిని రోడ్డున పడేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని

మిగతా 5లో..

## స్కిల్స్ వర్సిటీకి వంద కోట్లు

### అదానీ ఫౌండేషన్ భారీ విరాళం

**సీఎం రేవంత్‌కు చెక్కు ఇచ్చిన గౌతమ్ అదానీ**

**వర్సిటీకి తమ సహకారం ఉంటుందని హామీ**

**వర్సిటీ ప్రకటించాక భారీ కార్పొరేట్ విరాళం ఇదే**

**500 కోట్ల కార్పస్ లక్ష్యంగా పెట్టుకున్న సర్కారు**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి భారీ విరాళం అందింది. దానికి అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్ల విరాళాన్ని అందించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు చెక్ అందించారు. ప్రభుత్వం నెలకొల్పనున్న స్కిల్స్ యూనివర్సిటీకి తమ గ్రూప్ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. స్కిల్స్ వర్సిటీని ప్రకటించిన తర్వాత కార్పొరేట్ కంపెనీల నుంచి అందిన అతి పెద్ద విరాళం ఇదే. రాష్ట్రంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు పెంచాలన్న లక్ష్యంతో స్కిల్స్ వర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 150 ఎకరాల్లో ఏర్పాటు కానున్న వర్సిటీకి ఆగస్టు ఒకటో తేదీన శంకుస్థాపన చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రాను దీనికి చైర్మన్‌గా నియమించారు. వర్సిటీ నిర్వహణ పూర్తి బాధ్యతలను మీపైనే పెడుతున్నామని గత నెల 19న నిర్వహించిన వర్సిటీ తొలి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి.. ఆనంద్ మహీంద్రాను ఉద్దేశించి స్పష్టం చేశారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. వర్సిటీకి భవిష్యత్తులోనూ నిధుల సమస్య రాకూడదన్న లక్ష్యంతో రూ.500 కోట్లతో ప్రత్యేకంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే నిర్ణయించారు. ఇందుకు ఆర్థిక సహకారం అందించాలని కార్పొరేట్ కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.100 కోట్లను తొలి బోర్డ్ మీటింగులోనే సీఎం రేవంత్ ప్రకటించారు.

మిగతా 5లో..

### రోహిత్, కోహ్లి, సర్ఫరాజ్

## అర్ధసెంచరీలు



**భారత్ 231/3**

**న్యూజిలాండ్‌తో తొలిటెస్ట్**

**బెంగళూరు:** తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే కుప్పకూలిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో సమిష్టిగా రాణించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్ అర్ధసెంచరీలతో కదం తొక్కారు. దీంతో టీమిండియా మూడోరోజు ఆట ముగిసే సమయానికి 3వికెట్ల నష్టానికి 231పరుగులు చేసింది. న్యూజిలాండ్ కంటే ఇంకా 125పరుగులు వెనుకబడి ఉంది. చిన్నస్వామి స్టేడియంలో రెండో రోజు తమను వణికించిన న్యూజిలాండ్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ బౌండరీల వర్షం కురిపించారు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించగా తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన సర్ఫరాజ్ ఖాన్(70నాటౌట్), విరాట్ కోహ్లీ(70) అర్ధసెంచరీలతో కదం తొక్కారు. మరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మ(52) కూడా విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించి కివీస్ బౌలర్లను ముప్పతిప్పలు పెట్టారు. సర్ఫరాజ్-విరాట్ కోహ్లీ కలిసి మూడో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. నాలుగో రోజు తొలి సెషన్ కీలకం కానుంది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(35) ఉన్నంతసేపు ధనాధన్ ఆడాడు. అయితే.. అజాజ్ పటేల్ ఓవర్లో ఫ్రంట్‌ఫుట్ వచ్చి స్టంపౌట్ అయ్యాడు. 72 వద్ద తొలి వికెట్ పడినా కెప్టెన్ రోహిత్ శర్మ(52) జోరు తగ్గించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో హడలెత్తించిన మ్యాట్ హెన్రీ ఓవర్లో వరుసగా 4, 6, 4 బాదేసి హిట్‌మ్యాన్ అర్ధ శతకం సాధించాడు. కానీ, ఆ కాసేపటికే అజాజ్ పటేల్ ఓవర్లో ఊహించని విధంగా అతడు బౌల్డ్ అయ్యాడు. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు పడినా విరాట్ కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్‌లు ఒత్తిడికి లోనవ్వలేదు. కోహ్లీ కాస్త నిదానంగా ఆడితే.. సర్ఫరాజ్ మాత్రం కివీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగాడు. ఈ జోడీ మూడో వికెట్‌కు 136 పరుగులు జోడించింది. మూడో రోజు గ్లెన్ ఫిలిఫ్స్ వేసిన ఆఖరి ఓవర్.. చివరి బంతికి కోహ్లీ వికెట్ కీపర్ చేతికి చిక్కాడు. న్యూజిలాండ్ బౌలర్లు అజాజ్ పటేల్‌కు రెండు, ఫిలిప్స్‌కు ఒక వికెట్ దక్కాయి.

**9వేల పరుగుల క్లబ్‌లో కోహ్లీ**

టీమిండియా రన్ మెషీన్, విరాట్ కోహ్లీ మరో మైలురాయికి చేరుకున్నాడు.

## గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీ చార్జ్

గ్రూప్-1 అభ్యర్థులు మళ్ళీ ఆందోళనకు దిగారు. ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చిన నిరుద్యోగులను కట్టడి చేసేందుకు పోలీసులు లాఠీలకు పనిచెప్పారు. పోలీసుల లాఠీఛార్జ్ కారణంగా పలువురు అభ్యర్థులకు గాయాలయ్యాయి. పెద్ద సంఖ్యలో అభ్యర్థులతో పాటు వారి కి మద్దతుగా వచ్చిన బిజెపి నాయకులను పోలీసు లు అరెస్టు చేసి వాహనాల్లో వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను రీ షె డ్యూల్ చేయడంతో పాటు ప్రిలిమ్స్ ఫలితాలలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ ని రసనలు చేస్తున్న నిరుద్యోగులు శుక్రవారం మ ధ్యాహ్నం మళ్ళీ అశోక్ నగర్ చౌరస్తాలో మెరుపు ధర్నా చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రూప్ 1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. రోడ్లపై బైటాయించిన అభ్యర్థులను అదుపు చేయడానికి ప్రయత్నించిన పోలీసులు విఫలం కావడంతో లాఠీలకు పనిచెప్పారు. నిరసనలకు దిగిన వారిని లాఠీలతో కొడుతూ బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించారు. లాఠీఛార్జ్ కారణంగా పరుగులు పెడుతున్న అభ్యర్థుల ను పోలీసులు వెంటాడి లా ఠీలతో కొట్టారు. కొందరికి దెబ్బలు గట్టిగా తగలడంతో రక్తస్రావం జరిగింది. ఇది గమనించిన అభ్యర్థులు మ రింతగా స్వరం పెంచి జి. ఓ నంబర్ 29 ని రద్దు చేయాల ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థు లు మాట్లాడుతూ న్యాయం చేయమం రక్తం కళ్ళ చూస్తారా అని ప్రశ్నించారు. జి. ఓ. 29నీ రద్దు చేసి, జి. ఓ.55ను అమలు చేసేంతవరకు ఆందోళనలు ఆపేది లేదన్నారు. లాఠీచార్జి చేస్తే భయపడేది లేదని స్పష్టం చేశారు. 22 కేసులు ఉన్నప్పటికీ పాలకులు మొండిగా వ్యవహరిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారని మండి పడ్డారు. మూడు పోలీస్ స్టేషన్ల నుంచి భారీగా మోహరించిన పోలీసులు బలవంతంగా అభ్యర్థులను పట్టుకుని వాహనల్లోకి ఎక్కిస్తున్న సమయంలోనే వారికి మద్దతుగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సైతం ఆందోళనకు దిగి అశోక్ నగర్ చౌరస్తాలోనీ రోడ్లపై బైటాయించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తతంగా మారింది. భారీగా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. పోలీసులు ఒకపక్క ఆందోళనకారులను అరెస్టు చేస్తూనే మరోపక్క మరోపక్క వాహనాలు సాఫీగా వెళ్లేందుకు చెమటోడ్చారు.



## విసిలొచ్చారు..



ఎం.కుమార్





ప్రతాప్‌రెడ్డి







హైదరాబాద్ : రాష్ట్రంలో తొమ్మిది వి శ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్‌లు నియమితులయ్యా రు. వైస్ ఛాన్సలర్‌ల నియామకపత్రాలపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతకాలు చేశారు. దీంతో విసిలను నియమి స్తూ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీగా విసి మొలుగరం కుమార్ నియమితులు కాగా, కాకతీయ వర్సిటీ విపిగా ప్రతాప్ రెడ్డి, మహాత్మా గాంధీ వర్సిటీ విసిగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ వర్సిటీ విసిగా యాదగిరి రావు, పాలమూరు వర్సిటీ విసిగా జీఎన్ శ్రీనివాస్, తెలుగు విశ్వవిద్యాలయం విసి నిత్యానందరావు, శాతవాహన యూనివర్సిటీ విసిగా ఉమేశ్ కుమార్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా అల్దాస్ జానయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం విసిగా ప్రొఫెసర్ రాజిరెడ్డి నియామకం అయ్యారు.

## గ్రూపు-1 పరీక్షలు యథాతథం

**అప్పీల్ పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు**

**హైదరాబాద్**

గ్రూపు-1 పరీక్షల నిర్వహణకు కేసుల అవరోధం తొలగిపోయింది. గ్రూప్-1 పరీక్షల నోటిఫికేషన్ జారీని, కీలో తప్పులు న్యాయనీ, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను కూడా హైకోర్టు కొట్టేసింది. ఈ నెల 15న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేయాలంటూ దామోదర్‌రెడ్డి మరికొందరు వేసిన అప్పీళ్లను తోసిపుచ్చుతూ శుక్రవారం తీర్పునిచ్చింది. అభ్యర్థుల అభ్యర్థనను తిరస్కరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ప్రిలిమినరీ పరీక్ష కీలో తప్పులున్నందున పరీక్షను రద్దు చేసి తాజాగా నిర్వహించేలా ఆదేశించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చుతూ జస్టిస్ అభినందకుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. 2022లో నోటిఫికేషన్‌ను రద్దు చేసిన చాలా కాలానికి పిటిషన్లు ఎలా వేస్తారు. అది కూడా పరీక్షలు రాసి ప్రిలిమ్స్ ఫలితాలు వచ్చాక ఎలా వేస్తారు. ఇప్పటికే రెండుసార్లు రద్దయ్యింది. ఐదు లక్షల మంది రాసిన పరీక్షలు ఇప్పుడు మూడు లక్షలకు పడిపోయాయి. కొందరు ఆత్మహత్యలు చేసుకునే ప్రయత్నాలు చేశారు. పరీక్షలను వాయిదా వేసుకుంటూపోతే దానికి అంతే ఉండదు. వాయిదాను సవాల్ చేస్తూ మరి కొందరు కోర్టులకు వస్తారు. దీనికి అంతం ఉండకపోతే ఎలా? అభ్యర్థుల మానసిక పరిస్థితులపై కూడా ఆలోచన చేయండి. అప్పీల్స్‌ను అనుమతించే ప్రసక్తే లేదు. అయినా సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకునేందుకు కారణాలు ఏమీ లేవు. కాబట్టి కొట్టేస్తూ తీర్పు చెబుతున్నాం.. అని బెంచ్ తీర్పులో పేర్కొంది. గ్రూప్ -1 పిలిమినరీ కీలో తప్పులు ఉన్నాయని పలు ఆధారాలను సమర్పించినప్పటికీ సింగిల్ జడ్జి పట్టించుకోలేదని పిటిషనర్ల న్యాయవాదులు వాదించారు. ప్రిలిమినరీ పరీక్ష కీలో తప్పులున్నందున పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్ష నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కేసులోని పూర్వాపరాలను, వాస్తవాలను సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోలేదని తప్పుపట్టారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
19-10-2024
2

## విద్యార్థులను అభినందించిన సబ్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విజయసాయి హైస్కూల్ విద్యార్థులను శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో అభినందించారు. తెలంగాణ యోగాసన క్రీడా అసోసియేషన్ (టివైఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎన్.తేజస్, కపిల్ ఎతేవాతర్ రావు, వి.క్రాంతి, ఐ.ఓంకార్ లు అండర్ జూనియర్ బాయ్స్ విభాగంలో ప్రతిభ కనబరిచినందునగాను జ్ఞాపికలు, ప్రసంసా పత్రాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ యోగా కు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందన్నారు. యోగాసనాల ప్రయోజనాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థుల్లో యోగాసనాలపై మక్కువ పెరగడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈనెల మూడు, నాలుగు తేదీలలో సంగారెడ్డి లోని పటాన్చెరువు ప్రాంతంలో గల ముదిరాజ్ భవన్ లో ఈ పోటీలు జరిగాయని తెలిపారు. ఐదవ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి మూడవ బహుమతి సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అస్సాంలో జరగనున్న పోటీలకు సైతం తమ విద్యార్థులు ఎంపికయ్యారని ఆ పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ సాయి హైస్కూల్ మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, యోగా గురువు సాయిలు,ఉన్నారు.

## మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు దోహదం

**ఈ నెలాఖరు వరకు ప్రవేశాలకు అవకాశం**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) దోహదపడతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాలను అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ఈ నెలాఖరు లోపు పూర్తి స్థాయిలో ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, ఏటీసీ కేంద్రాల గురించి అవగాహన పెంపొందించేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఏటీసీ కేంద్రాలలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఒకటిరెండు రోజుల్లోనే తాను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తానని అన్నారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లిలో ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రాంగణాలలోనే ఏటీసీ కేంద్రాలను కొనసాగిస్తూ, ఆయా కోర్సులలో శిక్షణను ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే అన్ని వసతులు, సదుపాయాలతో నూతన భవనాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఏటీసీ కేంద్రాలలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వారి సామర్థ్యాన్ని బట్టి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సులు దోహదపడతాయని కలెక్టర్ సూచించారు. స్వయం ఉపాధిని ఏర్పర్చుకుని పారిశ్రామికవేత్తలుగా స్థిరపడవచ్చని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ఎస్సెస్సీ మెమో, టీ.సీ, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. ప్రవేశాలకు ఈ నెల 31 చివరి తేదీ అయినందున గడువులోపు అర్హత, ఆసక్తి కలిగిన వారు ఏటీసీ కేంద్రాలలో నిర్దేశిత కోర్సులలో ప్రవేశాలు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని పని దినాలలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిజామాబాద్ ప్రభుత్వ బాలుర (పాత) ఐ.టీ.ఐ, బోధన్ ప్రభుత్వ ఐ.టీ.ఐ, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలో ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, సంబంధిత ఐ.టి.ఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## కోశాధికారి గమరపేట శ్రీనుకు ఘనసన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మహాలక్ష్మి ట్రస్ట్ పట్టణ అభివృద్ధి కమిటీ కోశాధికారిగా ఎన్నికైన గమర పేట శ్రీనును తోటి స్నేహితులు బురుడు గల్లీలో గల తన నివాసంలో ఘనంగా సన్మానించారు. కమిటీ కోశాధి కారి పదవిని సమర్థవంతం గా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తోటి స్నేహితుడు మహాలక్ష్మి ట్రస్ట్ కోశాధికారి గా ఎన్నికై నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ముమ్ముందు మరింత మంచి పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్,రమేష్,మోసిన్, లక్ష్మీకాంత్, సంతోష్,గంగాధర్,శివ,అజయ్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీ

**ఒకరికి తీవ్ర గాయాలు**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఇసుక ట్రాక్టర్ ఢీ కొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన సాలూర మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాలూర మండలంలోని తగ్గెల్లి గ్రామానికి చెం దిన సిరిగిరి సాయి గౌండ తన మోటార్ సైకిల్ పై బోధన్ నుండి తన గ్రామం వైపు వెళ్తుండగా సాలూర బైపాస్ వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. దీంతో హుటాహుటిన 108 అంబులెన్స్ కి సమాచారం అందించడంతో క్షతగాత్రున్ని పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించడం జరిగింది. వైద్యులు ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు ఆసుపత్రి సిబ్బంది సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కు వినతిపత్రం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో గత 15రోజుల నుండి వరిధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని వెంటనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎడపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీనాయకులు కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భం అయన మాట్లాడుతూ...ఒక ఎకరం అంత కన్నా తక్కువగా భూమి కలిగిన రైతులు వరి కోసి సుమారు 10నుండి 15రోజులు అయినా కూడా వారి ధాన్యాన్ని పెద్ద వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదని దీని వల్ల తీవ్ర ఇక్కట్లు పడుతున్నారన్నారు. కొంతమంది రైతులకు ఋణమాఫీ పథకం అమలు కాలేదని,రైతు భరోసా అసలే రాలేకపోవడంతోపాటు 500 బోనస్ కూడా లేక రైతులు నానా బాధలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా చిన్న సన్న కారు రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కటకం సుధాకర్, కటకం అరుణ్,దేవర్ల నవీన్, నాయకులు ప్యాట గంగాధర్,కంజరి ప్రదీప్,రఘు, సాయి,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసే విదేశీ మూకలను కఠినంగా శిక్షించాలి

**టి ఎస్ సి వి అధ్యక్షులు నర్రీ స్వామి కురుమ**

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్



తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో విదేశీ నుంచి వచ్చిన దుండ గులు ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని కాలుతో తన్నడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ హిం దూ బంధువుల యొక్క మనోభావాలు ఆత్మగౌరవం దెబ్బతినడంతో వారికి మద్దతుగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరంఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి మునుగోడు నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నది స్వామి కురుమ ఆలయాన్ని సందర్శించి ముత్యాలమ్మ తల్లిని దర్శిం చుకుని వారికి ఆత్మస్థైర్యాన్ని తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులపై హిందూ దేవతలపై దాడి చేయడం పైశాచిక మైనటువంటి చర్యని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల యొక్క చక్రవర్తులైన శివాజీ మహారాజ్ ఆనాడు హిందూ సమాజాన్ని దేవిదేవతలను కించపరిస్తే తన ఖడ్గంతో ఏ విధంగా అయితే పని చెప్పారో అదేవిధంగా రాజ్యమాత అహల్య భాయ్ ఒక చేతిలో శివలింగం మరొక చేతితో ఖడ్గం ధరించి అలాంటి దుష్టశక్తులను నివారించడం కోసం రాజస్థాపన చేశారు అదేవిధంగా భారతదేశం వ్యాప్తంగా 90% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ కూడా చైతన్యమై ఆ విధంగా ప్రత్యేకించి దుష్టశక్తులను ఎదుర్కోవాలని ఆత్మగౌరవం కోసం పోరాటాలు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అనుముల శ్రీరామ్ రాంప్రతిష్ను చారి ముసం చంద్రశేఖర్ తెలంగాణ సామాజిక నివేదిక సికింద్రాబాద్ నాయకులు కిరణ్ సాయిబాబా రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# పట్టపద్రుల ఎమ్ఎల్సి ఓటరు నమోదుకు వినతి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రులు ఓటరు జాబితాలో ఓటు నమోదు చేసుకోవాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేపూల జగన్ మోహన్ గౌడ్ కోరారు. బార్ సమావేశపు హాల్ లో సీనియర్ న్యాయవాదులు ఆకుల రమేశ్, గొర్రెపాటి మాధవరావు, జగదీశ్వర్ రావు,నీలకంఠ రావు,రాజ్ కుమార్ సుభేదార్,విక్రమ్ రెడ్డి, జె. వెంకటేశ్వర్ గడుగు గంగాధర్ విద్యావేత్త డాక్టర్ హరికృష్ణ రెడ్డితో కలిసి ఓటరు నమోదు దరఖాస్తులను ఆవిష్కరించి మాట్లాడారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. స్వంత చిరునామా కలిగిన పరిధిలోని సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు దరఖాస్తు ఫామ్ ను పూర్తి చేసి డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు జత చేసి సమర్పించాలని ఆయన సూచించారు. ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థలో చాలా విలువైనదని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకుని మిగితా వారిని ఓటు అనే యజ్ఞంలో భాగస్వాములని చేయాలని జగన్ పేర్కొన్నారు.

## సమగ్ర విచారణ జరపాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మాక్లూర్ కేజీబీవీ ఎస్ఓపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ టీపీటిఎఫ్ తరగతి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల సత్యనారాయణ, ఐ.ఎఫ్.టీ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. మాక్లూర్ కేజీబీవీ ఎస్ఓపై వరసగా వస్తున్న ఆరోపణలపై నాన్ టీచింగ్ వర్కర్స్ మాక్లూరు కేజీబీవీకి విచారణకు వెళ్లిన స్థానిక మండల అధికారులు బాధితురాళ్లతో మాట్లాడకుండా, ఎస్ఓ తో, ఆమె ఎంపిక చేసిన ఇద్దరి టీచర్లతో మాట్లాడి వచ్చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు విచారణ జరిగిందన్న విషయమే విచారణ అధికారులు వెళ్లే వరకు బాధితులకు తెలియకపోవడం శోచనీయమన్నారు. గత రెండు నెలలుగా విద్యాశాఖ పైఅధికారులను బూతులతో దూషిస్తూ, టీచర్లు సిబ్బందిపై అనేక వేధింపులకు పాల్పడుతున్న ఎస్.వో పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలన్నారు. బాధితులతో మాట్లాడకుండా తప్పులు చేసిన వారిని ప్రశ్నలడిగి రావడం అంటే సత్యాలను పాతిపెట్టడమే అని ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తన పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం పిఎసిఎస్ పరిధి బోర్లం గ్రామంలో, మరియు కోటగిరి మండలం కోటగిరి పిఎసిఎస్ పరిధి కోటగిరి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు.ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించినప్రతీగింజనుప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వాన కాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ,ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం దాన్యాన్నికి ప్రోత్సహకంగా క్వింటాలుకు 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుంది కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదు అని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- రూపాయలకు,కామన్ గ్రేడ్ 2300/- రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా,తేమ 17% లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు..ఈ వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలప్రారంభోత్సవంలో కోటగిరి,వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్లు,ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/19/2024 6:29 AM Page 3



# మాదిగలకు అన్యాయం చేసిన వారికి పుట్టగతులుండవు

**ఎంఆర్పీయస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



మాదిగలకు అన్యాయం చేసిన వారికి పుట్టగతులుండవని చరిత్ర చెబుతోందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలోచించాలని ఎంఆర్పీయస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ కేంద్రం లోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఎంఆర్ పీయస్ జిల్లా నాయకులు గరుగల్ల బాలరాజ్ అధ్యక్షతన ఎంఆర్పీ యస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాదిగలు తమ మాదిగ, మాదిగ ఉప కులాలకుఅన్యాయంజరుగుతున్నదని గ్రహించి, గత 30 ఏండ్ల నుండి ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటంచేసి2000సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే దానిఫలితాలుకేవలంనాలుగేండ్లలోనే స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 2000 సంవత్సరం వరకు వచ్చినన్ని ఉద్యోగాలువచ్చాయని అన్నారు. దీనిని జీర్ణించుకోలేని మాలలు 2004 లో ఎస్సీ వర్గీకరణను కొట్టివేయించారని పేర్కొన్నారు. మరలా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి, ఎన్నో ఒడిదుడుకులను ఓర్చుకొని, ఈ ఏడాది ఆగస్టు 1 న ఎస్సీ వర్గీకరణ న్యాయమైనాదేనని, దానిని అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉన్నదని సంచలన తీర్పును ఇవ్వగా, అదే రోజున మన రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నానని, వర్గీకరణను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ముందుంటుందని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు మోసం చేశారని, మాలలుకు తలొగ్గిన సీఎం ఇటీవల డీఎస్సీ ద్వారా సుమారు 11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంఅన్యాయమన్నారు. దీనికి నిరసనగా సెప్టెంబర్ 9 న అన్ని జిల్లా కేంద్రాలలో నల్ల బ్యాడ్జిలు, నల్ల జెండాలతో నిరసన తెలపడం జరిగింది. దీంతో జంకిన సీఎం అదేరోజు సాయంత్రం కా లయాపన కోసం కమిటీ వేయడం జరిగిందని, వర్గీకరణ అమలు చేస్తేనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిసెంబర్ 1 వ తేది వరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, లేదంటే మాదిగల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈ నెల 28 కామారెడ్డి జిల్లా కేంద్రానికి మంద కృష్ణ మాదిగ విచేస్తున్న సందర్భంగా జిల్లాలోని మాదిగ, మాదిగ ఉప కులాలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బట్టవెంకట్రాములు, కత్తి పద్మారావు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మెక్క సాయి, ఎంఎస్పీ జిల్లా నాయకులు పురుషోత్తం, ఎంఆర్పీయస్ జిల్లా నాయకులు కొత్తోల్ల యాదగిరి, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డినియోజకవర్గాల ఇంచార్జిలు గరుగల్ల సాయి కుమార్, మద్దెల ఎల్లయ్య, సింగం కాశిరాం, నాయకులు ఎర్రోళ్ల సాయిలు, జోగొల్ల మోహన్, ఎర్రోళ్ల బాలయ్య, బిక్కల శ్రీనివాస్, గోవింద్ పాల్గొన్నారు

# మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు చిత్తశుద్ధితో పనిచేస్తూ, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్ర మాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని నెన్నెల మం డల కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా మంజూరైన మెడికల్ షాప్, అగ్రికల్చర్ ఇంప్లిమెంటేషన్ షాపులను ప్రారంభించారు. నెన్నల మండలంలోని ఘనాపూర్ గ్రామపం చాయతీలోని యుపిఎస్ పాఠశాలకు ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేశారు. నెన్నల మండలం చిత్తాపూర్ గ్రామపంచాయతీలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నెన్నల మండలం అవుడం గ్రామ పంచాయతీలో నాలుగు లక్షల ఎస్డిఎఫ్ నిధులతో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్ర తినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన నుడా చైర్మన్ కేశ వేణు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన కేశ వేణు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి




**విద్యాశాఖ మంత్రిని నియమించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రియింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఐక్య విద్యార్థి సంఘాలు ఏఐఎఫ్డిఎస్, ఏఐఎస్ఏ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో సుమారు 1000 మంది డిగ్రీ, ఇంటర్ విద్యార్థులతో తిలక్ స్టేడియం నుండి కాంటా చౌరస్తా వరకు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలు నుండి గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 7వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్, ఫీజు రీయిం బర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను, విద్యాసంస్థలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీంతో రోజు రోజుకు కళాశాలలు మూసివేత గురవుతున్నాయని, విద్యార్థులకు విద్య అందని సరుకుగా మారిందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి లేక విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని, పేరుకు మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించమని చెప్పడం, పేపర్ ప్రకటనలకే పరిమితం చేస్తున్నారే తప్ప అధికారికంగా నిధులు విడుదల చేయట్లేదని ఆరోపించారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని విమర్శించారు. కళాశాలలు నడపలేక, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, అప్పులు తీర్చలేక, కళాశాలల యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోతూ, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది కళాశాలలో పనిచేస్తున్నారని,వీటి మూసివేత వల్ల వాళ్ళందరూ రోడ్డున పడతారని, నిరుద్యోగం పెరిగిపోతుందని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే టోకెన్ అమౌంట్ కాకుండా పూర్తి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఇళ్లతో పాటు అసెంబ్లీని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్, ఏఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్, ఎన్సిపి జిల్లా అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు 2 బిహెచ్కె పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర పోచారం శ్రీనివాసరెడి



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీర్కూర్ మండలం మల్లాపూర్ గ్రామస్థులు 40 మంది 2 బిహెచ్కె లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ,సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈ కార్యక్రమంలో బాన్సువాడపట్టణ,బీర్కూర్మండలప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు, 2 బిహెచ్కె లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్, కేబీఆర్లను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోఎస్ కామారెడ్డి జిల్లా శాఖ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన బాన్సువాడ కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్, బాన్సువాడ శాసనసభ్యులు , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ గౌరవ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ లను శుక్రవారం పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహమునందుమర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛంఅందజేసి శాలువాతోసత్కరించినటిఎన్జీఒస్ కామారెడ్డిజిల్లాశాఖబృందం.అనంతరం తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్, బాన్సువాడ శాసనసభ్యులు , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ గౌరవ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి , తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ లకు ఇటీవలఏకగ్రీవంగాఎన్నికైనటువంటి టీఎన్జీవోస్ బాన్సువాడ తాలూకా నూతన కార్యవర్గ సభ్యులను పరిచయం చేయడం జరిగినది.ఈకార్యక్రమంలోటీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి,కోశాధికారి ఎం. దేవరాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార,కామారెడ్డి అర్బన్ తాలూకా కార్యదర్శి శివ కుమార్,బాన్సువాడ తాలూకా అధ్యక్షులు తుల శీను,కార్యదర్శి అజీముద్దీన్,కోశాధికారి అబ్దుల్ రజాక్,ఉపాధ్యక్షులు రవి , సుభాష్, వారి కార్యవర్గ సభ్యులతో పాటు బాన్సువాడ తాలూకా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బీటీ రోడ్డు పనులు



**5 కోట్ల రూపాయలనిధులు కేటాయించిన ఉప ముఖ్యమంత్రి భట్టి**

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని మండలం నాగులవంచ గ్రామం నుండి చొప్పకట్లపాలెం వరకు ప్రారంభమైన బీటీ రోడ్డు పనులు.ఈ రోడ్డుకు 5 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క .ఈ రోడ్డు పనులను పర్యవేక్షించిన పంచాయతీరాజ్ శాఖ డిఈ శ్రీనివాసరావు.ఈ రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కి, సహకరించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కి నాగులవంచ గ్రామానికి చెందిన ప్రజలతోపాటు కాంట్రాక్టర్ శ్రీని వాస్ రెడ్డి, రైతులు అంబటి శాంతయ్య, అంబటి వెంకటి, నెల్లూరు రమేష్ , అంబటి సైదే శ్వర రావు , కోలేటి నాగేశ్వరరావు, బైరి వెంకటేశ్వర్లు, కూచిపూడి రామారావు, అనగాని ఎల్లయ్య కందిమల్ల రవి ,కందిమల్ల రామారావు,తురక వెంకన్న, హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలి..



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నెరవేర్చాలని సింగరేణి మైనర్స్,ఇంజనీరింగ్ వర్కర్ యూనియన్(హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఏరియాలోని కేకే 5 గని పై విలేకరులతో మాట్లాడుతూ, కార్మికుల సొంతింటి కల నెరవేరాలంటే కార్మికులు ఉండే క్వార్టర్లను ఎవరి క్వార్టర్లను వారికే శాశ్వతంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని సంఘాలు గత పది సంవత్సరాల నుండి కార్మికులకు సొంతింటి కలను నెరవేరుస్తామని, 200 వందల గజాల స్థలం, 20, 30 లక్షల రూపాయల రుణాలు ఇప్పిస్తామని ఎన్నో వాగ్దానాలు చేసి విఫలమయ్యారని ఆరోపించారు. జాతీయ సంఘమైన హెచ్ఎంఎస్ మాత్రమే కార్మికుల కలను సాకారం అయ్యే విధంగా యాజమాన్యం ఒత్తిడి చేస్తుందని తెలిపారు. సింగరేణిలో దగ్గరదగ్గరగా 70 వేల క్వార్టర్లు ఉండగా, కార్మికులు 40 వేలు మాత్రమేనని, వృధాగా క్వార్టర్లను శిథిలం చేసే బదులుగా, దిగిపోయే ప్రతి కార్మికుడికి తాను నివాసం ఉండే అదే క్వార్టర్ ను శాశ్వతంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా (రైతుబంధు) డబ్బులు జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ దాటిపోయి మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం రైతులందరికీ ఎకరానికి 7500 రూపాయలు జమ చేయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోజుకో మాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బెల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు చదువుల దుర్గమ్మ, నాయకులు కొండు సాయికుమార్, ఠాగూర్ శ్యాంసింగ్, ఉప్పరి స్వామి, చదువుల పోచయ్య, మేకార్తి మల్లక్క, జక్కం కమల, భీమక్క, రాజేశ్వరి, పోశక్క, సుప్రియ, రాజక్క, లక్ష్మీకాంత, శంకరమ్మ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
19-10-2024


## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జాకోర సొసైటీ చైర్మన్ దశరథ్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ




బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల్ జాకోరా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు బి. దశరథ్ శుక్రవారం సొయా ధాన్యపు కొనుగోలు కేంద్రం పైడిమల్ లో, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జాకోర, జలాల్పూర్, పైడిమల్ లో ప్రారంభించడం జరిగింది. కొనుగోలు కేంద్రంలో నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి సొయా విత్తనాలకు క్వింటాకు 4892/- మద్దతు ధర వరికి సన్నలకు 2300/- దొడ్ల కు 2320/- రూ అలాగే సన్నలకు 500/- రూపాయలు బోనస్ అదనంగా పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గఫార్ , డైరెక్టర్లు కన్న శంకర్, బంజ గంగారం, జి. విష్ణు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ బజ్యనాయక్, కిషన్, సంతోష్,వేణు, వెంకట్ గౌడ్, హన్మగౌడ్,గద్దె హన్మాండ్లు, పిట్ల సాయిలు , రైతులు , ఏఈఓ సుధీర్,శ్రావణి సంఘ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా గుడుంబా రవాణా



ఇద్దరిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామ శివారు ప్రాంతంలోని రైల్వే ట్రాక్ వద్ద అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుడుంబాను ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగిందని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లాలోని కాసీపేట మండలం మామిడి గూడెం గ్రామానికి చెందిన లావుడ్య వినోద్, చెన్నూరు మండలం లంబడిపల్లి గ్రామానికి చెందిన నాగవత్ రాజశేఖర్ లు కలరు. వీరి వద్ద నుండి హీరో సిడి డీలక్స్ ద్విచక్ర వాహనం, 200 గుడుంబా ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని పట్టణ పోలీసు లకు అప్పగించడం జరిగిందని ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నాటక ప్రదర్శనకు విశేష స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి నాటక ప్రదర్శన కటికే లింగం పంతులు గ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ నాటక ప్రదర్శన తిలకించడానికి కంది మల్లేష్ చుంచు, సాయిలు చుంచు, వెంకన్న ,అరిగే శంకర్, కటికె హన్మడ్లు, ఉల్లెంగ కిరణ్, గ్రామ ప్రజలు, పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అక్యు ప్రెషర్ మాగ్నెటిక్, వైబ్రేషన్ ,చికిత్స శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీ లోని లయన్స్ భవన్ లో ఆక్యుప్రెషర్ మాగ్నెటిక్ , వైబ్రేషన్ చికిత్స శిబిరం కలదు .తేదీ 14/10/ 24 సోమవారం నుండి 20/10/ 24 ఆదివారం వరకు క్యాంప్ కలదు. పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డి .అంజి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలు

తెలంగాణలో పదేళ్ల ప్రయాణం - కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై రాష్ట్ర సెమినార్

వేలాదిగా తరలివచ్చిన కల్లుగీత కార్మిక సంఘం కార్యకర్తలు, నాయకులు

తెలంగాణలో పదేండ్ల ప్రయాణం ఆల్బమ్ ఆవిష్కరణ

పాల్గొన్న గౌడ కల్లుగీత సంఘాల రాష్ట్ర నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాలు సుందరయ్య కళా నిలయంలో శుక్రవారం కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లం కొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, బీసీ కమిషన్ సభ్యులు రంగు బాల లక్ష్మి, టాడి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ పాల్గొని కల్లుగీత కార్మిక సంఘం జండా, తెలంగాణలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం ఆల్బమ్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పది సంవత్సరాల కాలంలో కల్లుగీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం సంఘం కృషి చేసిందన్నారు. వృత్తిలో ఉపాధి, ఆధునీకరణకు అవకాశాలు అంశాలపై రాజకీయ పార్టీలకతీతంగా గీత కార్మికులను సమీకరించి వేలాది మందితో సభలు, సమావేశాలు, ధర్నాలు, బహిరంగ సభలు, నిరాహార దీక్ష లు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఫలితంగా కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగాం జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పడం పోరాట విజయమే అన్నారు. వృత్తి పన్ను రద్దు, ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ పెంపు, నీరా ప్రాజెక్టు, ప్రమాదాలకు గురైన వారికి కార్పొరేషన్ నుండి ఆర్థిక సహకారం అందించడం, కాటమయ్య రక్షణ కవచం లాంటివి సాధించుకున్నామని అన్నారు. గీత కార్మికులకు ఉపాధి మెరుగుపరిచేందుకు భవిష్యత్ కార్యాచరణ సెమినార్ లో రూపొందించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాలకు తెలంగాణ నలుమూలల నుండి కల్లుగీత



కార్మిక సంఘం కార్యకర్తలు, నాయకులు వేలాదిగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీసు బేరర్స్ , గౌడ సంఘం సీనియర్ నాయకులు చింతల మల్లేశం గౌడ్, మరియు వివిధ గౌడ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, వేములయ్య గౌడ్ జక్కె వీరస్వామి గౌడ్, జాగిరి అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు



కల్వరి చర్చిలో ఉపవాస దీక్ష విరమణ వేడుకలు

భారీగా తరలివచ్చిన క్రైస్తవులు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సర్వలోకానికి రక్షకుడు ఏసుక్రీస్తు మాత్రమేనని జిల్లాలోని బెల్లంపల్లి కల్వరి చర్చి పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ లు తెలిపారు. బెల్లంపల్లిలో 50 రోజుల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమాలు బుధ, గురువారాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండి క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ లో బైబిల్ ప్రాముఖ్యతను, ఏసుక్రీస్తు గొప్పతనాన్ని తెలిసేలా ప్రవచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు, సేవకులు పాల్గొన్నారు

## ఎస్సీ హాస్టల్ పిల్లలతో కలసి బర్త్ డే వేడుకలు చేసుకున్న సామజిక కార్యకర్త సందుల గంగారాం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్ వాడ ఎస్సీ వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్లో పిల్లలు వార్డెన్ , సామాజిక ఆశయ సాధన సేవా సంఘం సభ్యులతో కలిసి బర్త్డే వేడుకలు చేసు కున్న సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, దళిత సంఘాల నాయ కులు సందుల గంగారం. బర్త్ డే జరుపుకున్న గంగారాం కి శాలువామేమోంట్ తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గంగ సుధా, సామాజిక ఆశ సాధన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బేకరీ డాక్టర్ సాయిలు, సంస్థ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు మన్నే చిన్న సా యిలు, దళిత సంఘం నాయకులు సాయిలు సార్, జోగోల్ల మోహన్, దుర్కి సురేష్ ,పాల్గొన్నారు.

## చిర్రకుంటలో ఉచిత కంటి వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



మండలంలోని చిర్రకుంట గ్రామంలో మంచిర్యాలకు చెందిన పవన్ ఆప్టికల్ కేంద్రం ఆధ్వ ర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుభేష్ 50 మంది గ్రామ స్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచ ందర్, చిర్రకుంట గ్రామం మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామెర బాలయ్య, ఒడ్నాల బాపు, ఆర్ఎంపీ వైద్యులు ప్రవీణ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

పంచాయతీ కార్యదర్శి బుడే.చిరంజీవి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



గ్రామాన్ని పరిశుభ్రంగా వుంచడానికి గ్రామ ప్రజలు మరియు ముఖ్యంగా దుఖాణ దారులు సహకరించాలని నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యదర్శి బుడే.చిరంజీవి పిలుపునిచ్చారు.రోడ్ల పై చెత్తా చెదారాలను,వ్యర్థ పదార్థాలను వేయరాదని అలా వేసిన వారికి రూ.1000/- ల జరిమానాతో పాటు గ్రామ పంచాయతీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొనబడ తాయని హెచ్చరించారు.ఇందుకు సంబంధించి గ్రామం లో గల వ్యాపారస్తులకు,దుకాణ దారులకు నోటీసులను జారీ చేసారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శాశ్వత పరిష్కారం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



చింతకాని మండలం వందనం గ్రామ పంచాయతీ పరిధిలోని బొడ్రాయి సెంటర్ సమీపంలో చిన్న వర్షానికి నీరు రోజుల తరబడి నిలబడి ప్రజలకు చుట్టుపక్కల వాళ్లకు చాలా అసౌకర్యం కలుగుతోంది దీనివలన దోమలు బాగా వ్యాప్తి చెంది వివిధ రకాలైన జ్వరాల బారిన పడి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి తగిన శాశ్వతచర్య తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు గ్రామపంచాయతీ వారిని కోరుచున్నారు .

## నూతన న్యాయ దేవత విగ్రహం ఏర్పాటు హర్షనీయం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచుడ్ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల లైబ్రరీ హాల్లో నూతన న్యాయదేవత విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయమని పట్టణానికి చెందిన న్యాయవాది వడ్లకొండ రంజిత్ గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో న్యాయదేవత అంటే కళ్లకు నల్లని గంతలు, చేతిలో కత్తి గుర్తుకు వచ్చేవని, కానీ ప్రస్తుతం ఆ రెండు లేకుండా చేతిలో కత్తికి బదులుగా రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని ఉండటమే కాకుండా తలపై కిరీటం, కళ్ళకు గంతులు సైతం తీసివేయడం న్యాయవ్యవస్థకు శుభ పరిణామంగా భావించవచ్చునని తెలిపారు. దీంతో ప్రజలకు న్యాయ వ్యవస్థ పట్ల, రాజ్యాంగం, భారత చట్టాల మీద మరింత గౌరవం కలిగేలా ప్రజలకు సంకేతాలు అందుతాయన్నారు.

## సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ను పరామర్శించిన కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్

కార్యక్రమంలో పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, జీవీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



రాజేంద్రప్రసాద్ ను పరామర్శించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , గత కొన్ని రోజుల క్రితం రాజేంద్రప్రసాద్ కూతురు మరణించడంతో, గురువారం, రోజున సాయంత్రం రాజేంద్రప్రసాద్, నివాసం హిందూ విలాస్ లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కలిసి పరమశించారు వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరారు. గాయత్రి మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు, ఈ కార్యక్రమంలో సేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు ,ప్రవీణ్ , దినేష్ కుమార్, గంధం రాజు, అప్పారావు, నయీమ్, తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
19-10-2024


## ఘనంగా ప్రముఖ బిల్డర్ మర్లపల్లి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రముఖ బిల్డర్ మర్లపల్లి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు శుక్రవారం మిత్రుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు శ్రీనివాసులకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాగరాజు, నాగేశ్వరరావు, జూపల్లి జనార్దన్ రావు, ప్రభాకర్ రావు, వెంకట్ రెడ్డి, విద్యాసాగర్, రాజు, దయానంద్, వెంకటరమణ రెడ్డి, ప్రసాద్, కృష్ణారెడ్డి, రవికుమార్, ప్రభాకర్ రెడ్డి, సాయి, జర్నలిస్టులు నాగరాజు, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్స్ వర్సిటీకి వంద కోట్లు

(మొదటి పేజీ తరువాయి)..

ఆ సమావేశంలోనే పలువురు పారిశ్రామికవేత్తలు కూడా తమ వంతు విరాళాలు ప్రకటించారు కూడా. తాజాగా అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్లను అందిం చింది. ఈ నేపథ్యంలోనే వర్సిటీలో భాగస్వా మ్యం అవుతున్న కార్పొరేట్ కంపెనీలు సైతం భారీ విరాళాలను ప్రకటించే అవకాశాలు న్నాయి. వర్సిటీ తొలి బ్యాచ్ నవంబరు నాలుగో తేదీ నుంచి ప్రారంభం కానుంది.

# అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేపడితే కూల్చివేతల తప్పవు

### తాతానగర్ వార్డు లో మున్సిపల్ అనుమతులు లేని భవనాన్ని కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ని తాత నగర్ వార్డులో 216 చదరపు గజాలలో మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించిన భవనాన్ని శుక్రవారం బుల్డోజర్ తో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. భవిష్యత్తులో భవన నిర్మాణాలకు అనుమతి తీసుకోకుండా నిర్మిస్తే నిర్దాక్షణీయంగా కూల్చి వేయడం జరుగుతుందని కోనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి తెలిపారు. భువనగిరి పట్టణ మున్సిపల్ పరిధిలోని తాత నగర్ ఇండియన్ గ్యాస్ కార్యాలయం సమీపాన సర్వేనెంబర్ 1065ఆ, రోడ్ నెంబర్ 15 /1 లో 216 చత్రపతి గజాలలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు పలుమార్లు నోటీసులు, మౌఖిక ఆదేశాలు జారీ చేసినప్పటికీ సదరు భవన నిర్మాణ యజమాని నక్కల పద్మావతి స్పందించకపోవడంతో భవనాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు బుల్డోజర్ తో, మున్సిపల్ సిబ్బందితో కూల్చివేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రామానుజులారెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలో చట్టపరమైన డాక్యుమెంట్లతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం ఉత్తర్వులు లేకుండా భవన నిర్మాణాలు చేపడితే చట్టపర చర్యలు చేపట్టడమే గాక కూల్చి వేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి పట్టణంలోని స్థానిక తాత నగర్ లోని ఇండియన్ గ్యాస్ ఆఫీస్ వద్ద సర్వే నం. 1065/A, ప్లాట్ నం. 15/1లో విస్తీర్ణం 216 sq.yards లో భవన నిర్మాణ అనుమతులు పొందకుండా ఇల్లు నిర్మాణం చేసినటువంటి శ్రీ నక్కల పద్మావతి భర్త ఆంజనేయులు గారికి అనుమతులు లేని కట్టడాలను కూల్చి వేసుకొనుటకు గాను నోటీసులు స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసిన వాటికి స్పందించనందకు గాను సదరు ఇంటి నిర్మాణమును మున్సిపల్ అధికారులు, పురపాలక సంఘ సిబ్బందిచే కూల్చివేయడం జరిగినదని శ్రీయుత మున్సిపల్ కమిషనర్ పత్రిక ముఖంగా తెలిపినారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ కూడా భవన నిర్మాత అనుమతులు పొందకుండా ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని, భవన నిర్మాణం పొందిన పిదపనే నిర్మాణాలు చేసుకోవాలని తెలిపారు.

## జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించండి..

### రాష్ట్ర కార్మిక శాఖ ఉప కార్యదర్శి గంగాధర్ కి వినతిపత్రం

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జగత్గిరిగుట్టలో గతంలో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో నేడు నిలబడే పరిస్థితి లేదని అక్కడ మొత్తం భవనాలు,బస్సులు, ప్రయాణికులతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని కావున జగద్గిరిగుట్ట లో పని చేస్తున్న సుమారు 500మంది భవన నిర్మాణ కార్మికులకు శాశ్వతమైన అడ్డాను చూపించాల్సిందిగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ ఉప కార్యదర్శి గంగాధర్ కి అంజయ్య భవన్లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా భవన నిర్మాణ కార్మికులకు శాశ్వతమైన అడ్డాను ఏర్పాటు చెయ్యాలని ఏఐటీయూసీ ఆధ్వర్యం లో అనేక వినతులు ఇచ్చామని నేటి వరకు అమలు కావట్లేద ని, జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూమి ఉ ందని అది అన్యక్రాంతం అవుతుందని,స్థలం ఉన్నపుడే తగిన నిర్ణయం తీసుకుంటే వందలాది కార్మికులకు సహాయం చేసిన వాళ్లు అవుతారని కావున తమరు కార్మిక శాఖ నుండి జిల్లా కలెక్టర్ కి స్థలం కేటాయింపు కొరకు ఉత్తరం రాస్తే స్థలం కేటాయిస్తారని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి వారు స్పందిస్తూ సంబందించిన శాకకు తెలియచేసి కార్మికుల సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రవి,రాము, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో అల్ ఇండియా టైక్వాండో పురుషుల, మహిళ జట్టు ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీలో అల్ ఇండియా టైక్వాండో పురుషులు మహిళ జట్టు ఎంపిక జెఎన్టిహెచ్ యూనివర్సిటీలో టైక్వాండో పురుషులు, మహిళ జట్టు సెలక్షన్ ట్రయల్స్ ను నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జెఎన్టి యూ హెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వరరావు పాల్గొని క్రీడాకారులు అభినందించడం జరిగింది. క్రీడాకారులకు కావలసిన సదుపాయాలు కల్పించి జాతీయస్థాయిలో రాణించే విధంగా చేస్తానని రిజిస్ట్రార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు గురునానక్ దేవ్ యూనివర్సిటీ అమృత్ సర్ లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ లో పాల్గొనడం జరుగుతుంది. ఈ సెలక్షన్ను జె ఎన్ టి యూ యూనివర్సిటీ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస దిలీప్ ఫీజికల్ డైరెక్టర్ డా. నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టైక్వాండో కోచ్ బాబూలాల్ నాయక్ వివిధ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని క్రీడాకారులను అభినందించడం జరిగింది.నవంబర్ 6వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టైక్వాండో ఛాంపియన్షిప్ లో పురుషుల జట్టు పాల్గొనడం జరుగుతుంది.నవంబర్ 12వ తేదీ నుండి 15 వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూని వర్సిటీ మహిళా ఛాంపియన్ షిప్ లో మహిళా జట్టు పాల్గొనడం జరుగుతుంది..

## 25 వేల కోట్లు చాలు!

(మొదటి పేజీ తరువాయి)..

హెచ్చరించారు. మూసీ సుందరీకరణ, ప్రక్షాళన తదితరాంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మూసీ పుట్టు పూర్వోత్తరాలను పేర్కొంటూ, తమ ప్రభుత్వ హయాంలో దాని ప్రక్షాళన కోసం చేపట్టిన చర్యలను అంకెలు, సంఖ్యలతో సహా ఆయన వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి రేవంత్‌పైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇందుకు సంబంధించి సీఎం రోజుకో మాట మాట్లాడుతూ ప్రజల్ని గందరగోళంలో పడేస్తున్నారని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు సమయంలో బడే భారు (ప్రధాని మోడీ) కూడా ఈ రకంగానే వ్యవహరించి, జనాన్ని వంచించారని దుయ్యబట్టారు. ఇప్పుడు చోటే భారు (ముఖ్యమంత్రి రేవంత్) కూడా అదే బాటలో నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ పరీవాహక ప్రాంతంలో ఎలాంటి సర్వే చేయలేదని అన్నారు. ప్రాజెక్టు వ్యయాన్ని తొలుత రూ.50 వేల కోట్లుగా చెప్పిన సీఎం, ఆ తర్వాత దాన్ని రూ.లక్షన్నర కోట్లకు పెంచారని విమర్శించారు. ఈ అంశంపై సర్కారును ప్రశ్నిస్తే నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు, మంత్రులు గావు కేకలు, పెడబొబ్బలు పెడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మాదిరిగా అవగాహనా రాహిత్యంతో కాకుండా విషయం తెలుసుకుని మాట్లాడాలంటూ వారికి చురకలంటించారు. తమ ప్రభుత్వ హయాంలో మూసీ ప్రాజెక్టు కోసం రూ.16 వేల కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని కేటీఆర్ ఈ సందర్భంగా చెప్పారు. అందులో భాగంగా కొన్ని పనులను కూడా చేపట్టామని తెలిపారు. మురుగు నీటి శుద్ధి కోసం 31 సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీలు)ను మంజూరు చేశామన్నారు. వాటన్నింటినీ పూర్తి చేస్తే నల్లగొండకు స్వచ్ఛమైన నీటిని అందించవచ్చని వివరించారు. మరోవైపు గత పదేండ్లలో ఎస్‌ఎన్‌డీపీ (వ్యూహాత్మక నాలాల అభివృద్ధి పథకం)ని చేపట్టటం ద్వారా హైదరాబాద్‌లో వాన నీటిని నిలవకుండా చేయగలిగామని అన్నారు. అలాంటి ఎస్‌ఎన్‌డీపీ రెండో దశను కాంగ్రెస్ సర్కారు రద్దు చేయటం శోచనీయమన్నారు.

మూసీ సుందరీకరణ కోసం తమ ప్రభుత్వం ప్రపంచస్థాయిలోని తొమ్మిది కంపెనీలతో డిజైన్లు రూపొందించిందని గుర్తు చేశారు. ఇప్పుడు రేవంత్ సర్కార్ వాటిని వదిలేసి, కొత్త డిజైన్ల కోసం ప్రజాధనాన్ని వృథా చేసేందుకు ప్రయత్నించటం సరికాదని విమర్శించారు. అయినా మూసీ పరివాహక ప్రాంతంలోని వారికి లేని ఇబ్బంది ప్రభుత్వానికెందుకని ప్రశ్నించారు. బుల్డోజర్లు పంపి పేదల ఇండ్లను ఎందుకు కూల్చుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎప్పుడు డబ్బులు అవసరమైతే అప్పుడు తెలంగాణ గుర్తుకొస్తుందనీ, ఆ క్రమంలో ఇప్పుడు మూసీ ప్రాజెక్టు పేరిట రూ.లక్షన్నర కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయబోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో రాహుల్‌కు వాటాలున్నాయనే అనుమానాలొస్తున్నాయని వ్యాఖ్యానించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ వివరణివ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఎంచుకున్న 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి పాకిస్తాన్ సర్కార్ రెడ్ కార్నర్ నోటీసులిచ్చిందనీ, జారండ్ ప్రభుత్వం సైతం బ్లాక్ లిస్టులో పెట్టిందని గుర్తు చేశారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా కూడా అదే పని చేసిందని అన్నారు. అలాంటి కంపెనీకి పనులు అప్పజెప్పటంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. శాసనసభ, మండలిలో ఇలాంటి అంశాలను లేవనెత్తేందుకు అవకాశమివ్వకుండా తమ గొంతు నొక్కుతున్నారని వాపోయారు. రేవంత్ రెడ్డి మీద కేసులున్నాయనీ, అందుకే ఆయన ప్రధానికి దాసోహమంటూ దామగుండం అడవులను కేంద్రానికి అప్పజెప్పారని కేటీఆర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## అల్లాపూర్ డివిజన్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటాం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ ప్రజల సమస్యల పైన స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దిన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో రోడ్లు డ్రైనేజీ మంచినీటి సమస్యలు ఉన్నాయని అదేవిధంగా హైడ్రా పేరుతో రాజీవ్ గాంధీ నగర్ , సఫ్దార్ నగర్ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న ఇండ్లపై చేసే అపోహలను లెక్కచేయవద్దని రాజీవ్ గాంధీ నగర్ , సఫ్దర్ నగర్ ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని అన్నారు. నివాసాలు ఉంటున్న నిరుపేదల జోలికి వస్తే తాను అండగా నిలబడతానని అందరూ ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, బాబా, పలు కాలనీ అసోసియేషన్ల సభ్యులు పాల్గొన్నారు.

## బోనకల్ నూతన ఎంపీడీవోగా రమాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





బోనకల్ మండల నూతన ఎంపీడీవో గా ఆర్ రమాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టడం జరిగినది. గతంలో ఆమె వేంసూర్ మండల ఎంపీడీవో గా పనిచేసి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రమాదేవిని ను ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పలువురు అభినందించారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, ఎస్టీ హాస్టల్ ను జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కస్తూర్బా పాఠశాలలోని వంట, తరగతి గదులను, ఎస్సీ హాస్టల్లోని వంటగది పరిసరాలను, విద్యార్థుల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ లలిత పాఠశాలలోని సమస్యలను, ముఖ్యంగా కోతులవల్ల పడుతున్న బాధలను అదనపు కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ లలిత, తాసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, కార్యదర్శి సోమన్న తదితరులు ఉన్నారు.